331)శంకరాభరణము

ప॥ వేదములు నుతించగ వేడుకలు దైవారగ। ఆదరించీ దాసుల మోహననారసింహుడు॥

చ॥ నెఱులజడలతోడ నిక్కుగర్ణములతోడ। కుఱుచకొమ్ములతోడ కోఱలతోడ।

*****************************************************************************************************************



*****************************************************************************************************************

పుఱక సిరి దొడ్డపై నుంచుక సింహాసనాన। మెఱసీ బ్రతాపములు మేటినారసింహుడు॥

చ॥ విడుపమీసాలతోడ నిట్టూరుపులతోడ। మిడిగుడ్లతో దెల్లనిమేనితోడ।
వొడలసొమ్ములు వెట్టి వొడ్డోలగమై వుండి। కడు మంచివరాలిచ్చీ ఘననారసింహుడు॥

చ॥ చిలుకుగోళ్ళతోడ నెలవినవ్వులతోడ। బలు జిహ్వతోడ యోగపట్టెముతోడ।
అలరి శ్రీవేంకటాద్రినహోబలగిరిని। అల ప్రహ్లాదుని గాచె నాదినారసింహుడు॥